ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కరీంనగర్

జిల్లా వార్తలు

1

ఆదివారం 15 జూన్ 2025



నేటి సంచికతో ఎడ్యుకేషన్ స్పెషల్ -2025 అందుకోండి

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో పలు ప్రాంతాల్లో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్ ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. గాంధీ రోడ్, వీక్లీ మార్కెట్ ఏరియా, కొరివి వేణుగోపాల్ ఏరియా, రామ్‌రాజ్ కాటన్ ఏరియా, సాయినగర్ ఏరియా, ఓల్డ్ అపెక్స్ ఆసుపత్రి ఏరియాలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నా రు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బోయవాడ, గంజ్, సిక్కువాడి, మార్కెట్ ఏరియా, అన్నపూర్ణ కాంప్లెక్స్, శాస్త్రీ రోడ్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.



మంచి విత్తనాలతో అధిక దిగుబడి

- ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వ్యవసాయ శాఖ అధికారులు

హుజూరాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వానాకాలంలో అధిక దిగుబడి సాధించాలంటే మంచి విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలి. వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి విత్తనాలను నాటాలి. వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే చీడపీడలు, తెగుళ్లు ఆశించడం వల్ల పంట నష్టం జరుగుతుంది. దీన్ని గమనించి రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి. ఎరువుల దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా బిల్లును తీసుకోవాలి. విత్తనాల్లో ఏమైనా సమస్యలుంటే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రైతులు ఎరువుల దుకాణాలకు వెళ్లినప్పుడు సరైన సీలుతో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలి. విత్తన సంచులపై విత్తన రకం, లాట్ నంబర్, గడువు తేదీ, తదితర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పకుండా తీసుకొని షాపు యజమాని సంతకం తప్పకుండా ఉండేలా చూసుకోవాలి. విత్తన రకం, మొలకెత్తే స్వభావం, జన్యుపర నాణ్యత వివరాలు లేబుల్ మీద ఉంటేనే కొనుగోలు చేయాలి. రైతులు ఇంటి వద్దనే విత్తన మొలకెత్తే శాతాన్ని పరీక్షించుకున్న తర్వాతనే దుక్కులు, పొలాల్లో విత్తుకోవాలి. విత్తనాల్లో ఏమైనా లోపాలు ఉంటే దుకాణదారుడి వద్దకు వెళ్లి అడగాలి. సరైన సమాధానం ఇవ్వకుంటే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలి. పంటలకు నష్టం జరిగితే దుకాణదారుడు ఇచ్చిన బిల్లే కీలకంగా మారుతుంది. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి. సీల్ లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు బరువును కూడా సరి చూసుకోవాలి.

బీజీ-3 విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

రైతులు మార్కెట్లో బీజీ-3 విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి. బీజీ-3 విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. గ్రామాల్లో ఎవరైనా బీజీ-3 విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దు. ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయాధికారులు బీజీ-3 విత్తనాలు వాడవద్దని అవగాహన కల్పించారు. దీంతో రైతులు పెద్దగా బీజీ-3 విత్తనాలపై ఆసక్తి చూపడం లేదు.

వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ

కరీంనగర్ రూరల్: వానాకాలం సాగు పనులు ప్రారంభమయ్యాయి. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో బిజీ అయ్యారు. ఇప్పటికే పత్తి వేయడానికి దుక్కులు దున్నిన రైతులు విత్తనాలు వేస్తున్నారు. వరి సాగు చేసే రైతులు నారు మడులు సిద్ధం చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలో ఈ సీజన్‌లో వరి అత్యధికంగా సాగవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. గత యాసంగి సీజన్‌లో ధాన్యం దిగుబడి మంచిగా రావడంతో వరి వేసేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. ఈ సీజన్‌లో 15,900ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనుండగా వరి 12,600ఎకరాలకుపైగా, పత్తి 2300

(మిగతా 4వ పేజీలో)

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్



డివిజన్ల పునర్విభజనపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన శనివారం పర్యటించారు. డివిజన్ల పునర్విభజనపై వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో ఆయన విచారణ జరిపారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పురపాలక శాఖ నిబంధనల ప్రకారం ఫీల్డ్ లెవల్‌లో పరిశీలించి పారదర్శకంగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో ఇంటి నంబర్లు తప్పిపోకుండా సరైన వివరాలను అందించాలన్నారు. ఇంటి నంబర్లలో తప్పిదాలు జరిగితే సంబంధిత బిల్ కలెక్టర్లు, ఆర్‌ఐలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ కమ్యూనిటీ ప్రజలకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీసీపీ బషీరొద్దీన్, ఏసీపీలు శ్రీధర్, వేణు, టీపీఎస్‌లు రాజ్‌కుమార్, తేజస్విని, సంధ్య, ఆర్వో భూమానందం, ఆర్‌ఐలు విజయలక్ష్మి, కిష్టయ్య, హిదాయుత్లా, సూపరింటెండెంట్ సంజీవ్, టీజీవోలు సాయిచరణ్, ఖాదర్, నదియా, సాయికిరణ్, నవీన్ పాల్గొన్నారు.

మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



కరీంనగర్‌లోని మానేరు రివర్ ఫ్రంట్‌ను పరిశీలిస్తున్నసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడుచాడ వెంకట్‌రెడ్డి నాయకులు

భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ శ్రేణులతో కలిసి ఆయన మానేరు రివర్ ఫ్రంట్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రివర్‌ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి పనుల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరురివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన పనులు పూర్తిగా అవినీతిమయమై లోపభూయిష్టంగా జరిగాయన్నారు. చెక్ డ్యాంలు నాణ్యత లోపంతో నిర్మించడంతో వర్షాలకు కొట్టుకు పోయాయన్నారు. తీగలవంతెన పనులను హడావుడిగా ప్రారంభించారన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. లేకపోతే సీపీఐ పక్షాన ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కిన్నెర మల్లవ్వ, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, బండ రాజిరెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, మచ్చ రమేష్, బ్రామండ్లపల్లి యుగేందర్, గామినేనని సత్తయ్య, నగునూరి రమేష్, కూనరవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్‌కుమార్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మత్స్య సొసైటీల అకౌంట్లలో నగదు జమ చేయాలి



కరీంనగర్‌లో మాట్లాడుతున్న మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ

భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి):ఉచిత చేప పిల్ల లకు బదులు మత్స్య సొసైటీల అకౌంట్లలో నగదు జమ చేయా లని తెలంగాణ మత్స్యకా రుల మత్స్య కార్మిక సంఘం (టీఎంకే ఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ అన్నారు. కరీం నగర్‌లో జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఈ సంవ త్సరం ఉచిత చేప పిల్లల పంపిణీ ఎత్తివేసే కుట్ర చేస్తోందన్నారు. మత్స్యకారులందరూ ఐక్యంగా పోరాడి ఉచిత చేప పిల్లల పథ కాన్ని కొనసాగించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. జులై మూడో వారంలో మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు కరీంనగర్‌లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ నెల 23న కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో ఆహ్వాన సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పిట్టల వెంకటేశ్, జునగరి గణేష్, పప్పు సదానందం, గుర్రాల సదానంద్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం

- జిల్లా జడ్జి శివకుమార్



లోక్ అదాలత్‌లో కోటి రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న జిల్లా జడ్జి

కరీంనగర్ లీగల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాజీయే రాజమార్గంగా ఈ లోక్‌అదాలత్‌లను ఏర్పాటు చేశామని, దీని ద్వారా ఇరు పార్టీలవారు రాజీ అయి వారిపై కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే వాటికి అప్పీల్ ఉండదని, కోర్టుల్లో కేసుల సంఖ్య పేరుకుపోయి ఉందని, కేసుల పెండన్సీ తగ్గించుకునేందుకు లోక్ అదాలత్‌లే సరైన మార్గమని అన్నారు. ఈ లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ రాజీ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లు సరైన మార్గమని క్రిమినల్ కేసుల పరిష్కారానికి తమ పోలీస్ సిబ్బంది పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మోటారు ప్రమాద సంఘటన కేసు లోక్ అదాలత్‌లో పరిష్కారం కాగా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెక్కును జిల్లా జడ్జి అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు, ఇన్స్యూరెన్స్ బ్యాంకు, ఆర్టీసీ ప్రతినిధులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

3,478 కేసుల పరిష్కారం

జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లలో 3,478 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. వీటిలో క్రిమినల్ కేసులు 3,450, సివిల్ 28, కోర్టుకు రాని కేసులు 158 పరిష్కరించినట్లు పేర్కొన్నారు. మోటారు ప్రమాద పరిహారం కేసుల్లో కోటి 22 లక్షల రూపాయలు బాధితులకు పరిహారం ఇచ్చేందుకు ప్రతివాద కంపెనీలు అంగీకరించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కేసుల పరిష్కారంలో జిల్లాకు 21వ స్థానం లభించిందన్నారు.

లేబర్ కోడ్స్ అమలుకు యత్నం



సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ

భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్ర జ్యోతి): పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ విమర్శించారు. శనివారం కరీంనగర్‌లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ లేబర్ కోడ్స్‌తో కార్మిక సంఘాలు, కార్మిక శాఖ నిర్వీర్యమవుతాయన్నారు. లేబర్ కోడ్స్‌ను నిరసిస్తూ జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, రాజేశం, యు శ్రీనివాస్, జనగాం రాజమల్లు, కొప్పుల శంకర్, ముల్కల శ్రీనివాస్, పిల్లి రవి, రాచర్ల మల్లేశం పాల్గొన్నారు.

చదువు కొనేదెలా?

- ప్రతి సంవత్సరం పెరుగుతున్న పుస్తకాలు, ఇతర ఖర్చులు
- ఇబ్బందుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు



కరీంనగర్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులు స్టేషనరీ షాపులు, షూ, నోట్‌బుక్స్ ఇతరత్రా స్కూల్స్‌లో, బయట కొనుగోలు చేస్తున్నారు. ఫీజులు పెరిగినట్టే ఏ రోజుకు ఆరోజు పెరుగుతూనే ఉన్నాయి. పుస్తకాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత సవత్సరంతో పోల్చుకుంటే వీటి ధరల్లో భారీ తేడా వచ్చింది. గతంలో ఎల్‌కేజీ, యూకేజీ, ఫస్ట్ క్లాస్ వరకు పెన్సిల్‌తోనే రాయించే వారు. ఇప్పుడు పెన్నులతోనే రాతలు ప్రారంభిస్తున్నా రు. గతంతో పోల్చుకుంటే వీటి ధరల్లో భారీగా పెరిగాయి. గతంలో విద్యార్థులకు పుస్తకాలు చిరిగి పోకుండా ఉండాలంటే తల్లిదండ్రులు న్యూస్ పేపర్ వంటి వాటితో వేసుకునేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. మార్కెట్లోకి రోల్స్ వచ్చాయి. రకరకాల ఆకృతుల్లో ఇవి లభిస్తున్నాయి. ఈ సంవత్సరం వ్యాపారం ఏమీలేదని బ్యాగ్స్ వ్యాపారులు వాపోతున్నారు. సామాన్య మధ్యతరగతి వారికి అందుబాటులో స్కూల్ బ్యాగ్స్ 400 రూపాయల నుంచి లభిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ధరలు బాగా పెరిగాయి. బ్రాండెడ్ బ్యాగ్స్ ధర వెయ్యి రూపాయల నుంచి మొదలుకుని ఐదు వేల వరకు ఉన్నాయి. యూనిఫాం ధరలు 20 శాతం పెరిగాయి. కుట్టుకూలీ అమాంతం పెంచేశారు. ఒక జత కుట్టడానికి 600 నుంచి 1200 వరకు కుట్టుకూలీ తీసుకుంటున్నారు. ప్రతి స్కూల్‌లో వారికి సంబంధించిన పుస్తకాలు, వారికి సంబంధించిన యూనిఫాంలు వంటివి స్కూల్స్‌లో స్టోర్ రూములు ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి.

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దందా అరికట్టాలి

- మొగిలి సతీష్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి



ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో దందా మొదలైంది. కొన్ని పాఠశాలల్లో ఒకటో తరగతికి 1.5 లక్షల ఫీజు తీసుకుంటున్నారు. విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు. విద్యాశాఖ అధికారులు ఫీజుల నియంత్రణ చర్యలు చేపట్టడంలేదు. ప్రతి ప్రైవేటు స్కూల్స్‌కు సంబంధించిన ఫీజుల పట్టిక బోర్డును ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్స్, బెల్టులు అమ్మవద్దు. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో తనిఖీలు చేయాలి.

ఏసీ కార్యాలయంలో వన మహోత్సవం



మొక్కలు నాటుతున్న ఉమ్మడి జిల్లా ఏసి సుప్రియ

కరీంనగర్ కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వనమహోత్సవంలో భాగంగా నగరంలోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ నాయిని సుప్రియ శనివారం మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్ని ఆలయాల ఆవరణల్లో పూజకు, నీడకు పనికివచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుండాలి

- శాతవాహన వీసీ ఆచార్య ఉమేష్ కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుండాలని శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యా లయం వార్షిక క్రీడా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని యూనివర్సిటీ మైదానంలో క్రికెట్ పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్రీడా ప్రాంగణాన్ని ఖేలో ఇండియాలో భాగంగా నిర్మిస్తా మన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు.

ఈ సందర్భంగా ఇండోర్స్ గేమ్స్‌లో భాగంగా విద్యార్థినులకు క్యారమ్స్, చదరంగ పోటీలను నిర్వహించగా వాటిని ప్రారంభించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నజీముద్దీన్ మునావర్, ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్, క్రీడా సమన్వయ అధికారి డాక్టర్ మనోజ్ కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

LOST

★ I, BANDARI LAVANYA W/O. PRASAD, METPALLY, JAGTIAL. HAVE LOST MY ORIGINAL LINK DOCUMENTS 2907/2009,1176/2010,1632/2011,3113/2018, 3932/2019, WHEN I WAS TRAVELING FROM MY HOME TO BANK. IF ANYBODY FOUND CALL:8125494998

AJK-16908

CHANGE OF NAME

★ WE, KODIDALA JAGAN, S/O. KODIDALA MALLAIAH & KODIDALA LACHAMA, R/O. H.NO.3-160, MANGALAPALLI, CHOPPADANDI, KARIMNAGAR. WE HAVE CHANGED OUR'S NAMES AS " KUDUDHULA JAGAN " S/O. " KUDUDHULA MALLAIAH & KUDUDHULA LACHAMMA "

AJK-16909

పాస్‌పోర్ట్ పోయినది

★ కనుక ఆనంద్ తండ్రి: సాయిలు, R/o. చౌలమద్ది గ్రామం, మం. మెట్టపల్లి, జిల్లా: జగిత్యాల, తేదీ: 07-06-2025 రోజున నేను చౌలమద్ది నుండి మెట్‌పల్లికి బైక్‌పై వెలుతున్న ప్రయాణంలో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. X8262111 దొరికినవారు సంప్ర: 9550189241

AJK-16907

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 9985410640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 9985411262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 9985411063

పెద్దపల్లి :- 9550900238

TRINITY

Proven Spectacular Results in NEET - 2025

43

NEET-2025 ఫలితాలలో కేవలం కరీంనగర్ పట్టణం నుండి సాధారణ విద్యార్థులతో జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించిన ట్రినిటి..

519 KARTHIK B Appl.No. 250410345990

504 MANASA M Appl.No. 250410854357

501 CHANDRA SHEKAR M Appl.No. 250411208877

488 ASHWITHA Y

483 SIRI KUNDANA G

481 TEJASWINI D

457 ANJANI J

456 MAYUKA K

LONG TERM NEET&IIT-JEE 2026 ADMISSIONS ARE IN PROGRESS

- Classes will commence from 20th June 2025

జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి

తరగతులు ప్రారంభమైనవి

FEE CONCESSION TABLE NEET & IIT (ADVANCED)

For NEET Students	Concession	For IIT Students	Concession
450 Marks Above	100%	90 Percentile Above	100%
400 - 449 Marks	50%	80 Percentile Above	50%
350 - 399 Marks	25%	70 Percentile Above	25%

ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి హృదయపూర్వక శుభాభినందనలు

DASARI MANOHAR REDDY GARU

TRINITY JUNIOR COLLEGES

IIT/NEET/EAPCET ACADEMY

KARIMNAGAR - PEDDAPALLI

DASARI PRASHANTH REDDY

Chairman

For Admissions Contact : 83860 59999, 73302 69999, 90830 49999

విద్యుదాఘాతంతో లైన్‌మన్ మృతి


రాజేశం(ఫైల్)

మల్లాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో శనివారం విద్యుదాఘాతంతో లైన్‌మన్ దుంపేట రాజేశం(40) మృతిచెందాడు. కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన దుంపేట రాజేశం లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం విద్యుత్ సరఫరాను నిలిపి వేసి ఓ వ్యవసాయ క్షేత్రంలో స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ ఆన్‌చేయడంతో స్తంభంపై ఉన్న రాజేశం విద్యు దాఘాతానికి గురై కిందపడ్డాడు. వెంటనే సమీపంలోని రైతులు పరిశీలిం చగా కింద ఉన్న బండిరాయి తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీ సులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతిడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సర్వీసు వైరు తగిలి విద్యుదాఘాతం

● ఒకరి మృతి

ముస్తాబాద్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన ఓవ్యక్తి విద్యుదాఘాతంతో మృతచెందాడు. ఎస్సై సీహెచ్ గణేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బైతీ రాజయ్య(48) ఇంటివద్దగల వరండాను నీటితో కడిగారు. పక్కనే ఉన్న సర్వీసు వైరు తెగి పోయి నీటిలో పడింది. ప్రమాదవశాత్తు సర్వీసు వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించే యత్నం చేస్తుండగా చనిపోయాడు. కాగా రాజయ్య భార్య పదేళ్ల క్రితం చనిపోగా, కూతురు బైతీ శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నాడు తల్లి, నేడు తండ్రి చనిపోవడంతో ఇద్దరు కూతుళ్లు, కొడుకు అనాథలయ్యారు.

● వృద్ధ తల్లిదండ్రులపై పిల్లల నిర్లక్ష్యం
● నేడు వృద్ధులపై వేధింపుల అవగాహన దినోత్సవం



కరీంనగర్ క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు జీవితచరమాంకంలో వేధింపులు, ఛీత్కారాలకు గురవుతున్న సంఘటనలు తరచూ కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితి అత్యంత బాధాకరమైనది. స్థిరపడిన తరువాత కొందరు పిల్లలు వారి తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుండడం ఆందోళన కలిగి స్తున్నది. తల్లిదండ్రుల పోషణ బాధ్యతను ఖర్చుగా భావిస్తున్నారు. కొందరైతే తల్లిదండ్రులను ఒంటరిగా దూరంగా ఉంచుతూ కనీసం పలకరించడం లేదు. మరికొందరు తమ తల్లిదండ్రులను సూటిపోటి మాట లతో దూషిస్తున్నారు. వారిని కించపరచడం, వేళకు భోజనం పెట్టకపో వడంతో వృద్ధాప్యంలో తీవ్ర మానసికక్షోభను అనుభవిస్తున్నారు. సాధారణంగా వృద్ధాప్యంలో కొడుకులు, కూతుళ్లు, మనుమలు, మను మరాళ్లతో ఉమ్మడి కుటుంబంగా ఉండాలని కోరుకు ంటారు. బిజీలైఫ్‌లో తల్లిదండ్రులతో కొది సమయం మాట్లాడేందుకు కూడా పిల్లలు సమ యాన్ని కేటాయించక పోవడం బాధాకరం. ఇదివరకు వృద్ధులు వేధింపులకు గురయ్యేది ఎక్కువ శాతం పేద, మధ్య తరగతి వర్గాల్లో కనిపించేంది. ఇప్పుడు సంపన్న వర్గాల్లోనూ ఆస్తుల కోసం తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలు ఇటీవల పలు చోట్ల వెలుగుచూశాయి. కొన్ని సంఘట నల్లో వృద్ధులు వారి పిల్లలతోపాటు సహాయకులు, స్థానికు లతోనూ నిత్యం వేధింపులను ఎదుర్కొంటున్నా రు. కొందరు పిల్లలు తల్లిదండ్రులను పస్తులుంచడం, వారి వైద్య చికిత్సపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆస్తులను తమ పేర రాయాలని తల్లిదండ్రులను వేధిస్తూ శారీరకంగా హింసకు గురిచేస్తున్న ఘటనలు ఉన్నా యి. ఆస్తుల పంపకాల్లో కోరుకున్న విధంగా జరగలే దని, అన్యాయం చేశారని తల్లిదండ్రులు చనిపోతే వారి అంత్యక్రియల్లో కూడాపాల్గొననిపిల్లలు ఉన్నారు.

● ఠాణా మెట్లెక్కుతున్న పండుటాకులు

పిల్లలు తమ పోషణను పట్టించుకోవడం లేదని, నిత్యం వేధిస్తున్నారని కరీంనగర్‌లో తరచూ వృద్ధాప్యంలోని తల్లిదండ్రులు పోలీసు ఠాణాలకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. నెలలో ఒకటో, రెండో ఫిర్యాదులు వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇందులో చాలా వరకు ఆస్తి గొడవ, పేదరికం సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ఇటువంటి ఘటనల్లో పిల్లలను ఠాణాలకు పిలిపించి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తున్నామని ఓ సీఐ తెలిపారు. మరికొన్ని ఫిర్యాదులను ఆర్డీవోకు పంపిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులను కొడుకులు, కూతుళ్లు పట్టించుకోకపోతే సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ యాక్టు కింద కేసునమోదు చేస్తామని చెబుతున్నారు.

● ఏటా జూన్ 15న ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన రోజుగా పరిగణించాలని 2011లో ఐక్య రాజ్యసమితి జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సభ్య దేశాలు సభలు, సమావేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, వేధింపుల నివారణకు కృషి చేయాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. అప్పటి నుంచి ఏటా జూన్ 15న వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవాన్ని ప్రతీ దేశంలో నిర్వహిస్తున్నారు.

భూ వివాదంలో వ్యక్తిపై హత్యాయత్నం

● పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు

సిరిసిల్ల క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటలో భూ వివాదంలో కొలకాని పరుశరాములుపై శనివారం సాయంత్రం హత్యాయత్నం జరిగింది. స్థానికులుతెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చంద్రంపేట గ్రామంలో కొలకాని పరుశరాములు, కొలకాని శ్రీనివాస్‌లు ఒకే వంశస్థులు. వీరికి చంద్రంపేట గ్రామంలోని ఇంటివద్ద ఉన్న స్థలాలను 15 సంవత్సరాల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంపిణీ చేసుకున్నారు. పరుశరాములుకు వంశపారంపర్యంగా వచ్చిన వాటా స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీనివాస్ ముగ్గుపోశాడు. తనఇంటి స్థలంలో ముగ్గు పోస్తున్నాడని అభ్యంతరం తెలిపిన పర్శరాములు సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇంటి స్థలం వద్దకువచ్చి విచారణచేపట్టారు. అయినప్పటికీ ఆ ఇంటిస్థలం కోసం రెండు కుటుంబాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణ తీవ్రస్థాయికి చేరి పరుశరాములుపై శ్రీనివాస్ కత్తితో దాడిచేశాడు. కత్తి పోట్లకు గురైన పరుశరాములు పరిస్థితి విషమించడంతో స్థానికంగా ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె కృష్ణ తెలిపారు.

గ్రామ కార్యదర్శినంటూ బంగారం చోరీ

● వృద్ధురాలికి మాయమాటలతో మోసం

గంగాధర, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా వెళుతున్న వృద్ధురాలిని మీ గ్రామకార్యదర్శినంటు పరిచయం చేసుకుని రూ.4వేల పింఛన్ ఇప్పిస్తానని మాయ మాటల్లో దింపి బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన గంగాధర బస్‌స్టాండ్‌లో శనివారం జరిగింది. ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ మండలం నమిలిగుండుపల్లికి చెందిన గోలి వజ్రమ్మ (80) కొడిమ్యాలమండలం శ్రీరాముల పల్లిలోని కూతురు ఇంటికి వెళ్లి శనివారం తిరిగి వస్తోంది. గంగాధర బస్‌స్టాండ్‌లో దిగిన వజ్రమ్మ ఆసుపత్రిలో చూపించుకుందామని నడుచుకుంటూ వెళుతోంది. వృద్ధురాలు ఒంటరిగా వెళుతుండడం గమణించిన గుర్తుతెలియని వ్యక్తి నేను మీగ్రామ కొత్త కార్యదర్శినంటూ పరిచయం చేసుకున్నారు. నీకు కొత్తపింఛన్ రూ.4వేలు ఇప్పిస్తానని ఫొటో దిగాలని అందుకు వెయ్యి రూపాయలు వసూలుచేశాడు. అయితే వృద్ధురాలు మెడలోని బంగారు గొలుసు, చెవుల కమ్మలుంటే పింఛన్ రాదంటు వాటిని తీసివ్వాలని తెలిపాడు. నమ్మిన వృద్ధురాలు బంగారు గొలుసు, చెవుల కమ్మలు ఇవ్వగానే తీసుకున్న దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. మోస పోయానని గుర్తించిన వృద్ధురాలు లబోదిబోమని ఏడ్చింది. గమనించిన సమీపంలోని ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

● లింగన్నపేటలో మృతుడి బంధువులు, గ్రామస్థుల ఆందోళన
● 24 గంటల్లో నిందితులను పట్టుకుంటాం : డీఎస్పీ చంద్రశేఖర్

గంభీరావుపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం లింగన్నపేట మానేరుకెనాల్ వద్ద మెండే సతీష్‌ను హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్టుచేసి, కఠినంగా శిక్షించాలని మృతుడుబంధువులు, గ్రామస్థులు శనివారం ఆందోళనచేపట్టారు. సిద్దిపేట-కామారెడ్డి ప్రధానరోడ్డుపై బైఠాయించి సతీష్ హంతకులను పట్టుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. హంతకులను పట్టుకునే వరకు కదిలేదిలేదన్నారు. ఆందోళనతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్ఐ ప్రేమానందం సిబ్బందితో వచ్చివారిని సముదాయించే ప్రయత్నం చేశారు. ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్లపల్లి ఎస్ఐలు పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకుని ఆందోళన ఉధృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ వచ్చి మృతుడి బంధువులు, గ్రామస్థులతో సంఘటనపై చర్చించారు. 24గంటల్లో నిందితులను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతించారు.


లింగన్నపేటలో నిందితులను అరెస్ట్ చేయాలని ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు, గ్రామస్థులు

ఎల్కలపల్లి గేట్‌లో బొగ్గు పట్టివేత


నిందితుడిని అదుపులోకి తీసుకున్న సీఐఎస్ఎఫ్

జ్యోతినగర్/కోల్‌సిటీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్‌లో రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గు తీసి తరలిస్తుండగా శనివారం ఎన్‌టీపీసీ సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. వకుళభరణం శ్రీనివాస్, మరికొందరు లక్ష్మీపురం శివారులోని వేబ్రిడ్జి ఏరియాలో ఎన్‌టీపీసీకి వెళ్లే రైల్వేలోడ్ నుంచి బొగ్గు దొంగిలించి ట్రాక్టర్లు, బొలేరో వాహనాల్లో లోడ్ చేసి తీసుకెళుతుండగా పట్టుకున్నట్టు ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్‌కుమార్, తల్వాన్ ఆధ్వర్యంలో జవానులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వి.శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతనివద్ద 18వేల రూపాయల నగదు, రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌టీపీసీ ఏజీఎం హేమంత్ భీమ్‌సేన్ షిండే ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్టు ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు.

జ్వరంతో వృద్ధురాలు మృతి

ఎల్లారెడ్డిపేట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికిచెందిన వృద్ధురాలు వెల్మల దేవవ్వ(65) జ్వరంతో బాధప డుతూ శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. వారి కథనం మేరకు.. గ్రామంలోని దేవవ్వ రెండురోజుల కిందట జ్వరం బారినపడింది. కుటుంబ సభ్యులు స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించినా పరిస్థితివిషమించి మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కొడుకులు ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కూతురు లక్ష్మీ ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి


నవీన్(ఫైల్)

పాలకుర్తి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని కన్నాల శాలపల్లికి చెందిన బండి నవీన్(27) శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. నవీన్ 2018లో బీటెక్ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నం చేసినా రాకపోవడంతో తీవ్ర మనోవేదుకు గురయ్యాడు. ఈనెల 12న క్రిమిసంహారక మందు తాగగా గ్రహించిన కుటుంబ సభ్యులు చికిత్స కొరకు కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామి తెలిపారు. మృతుడు నవీన్ నేత్రదానం చేయడంతో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు భీమనపల్లి పృధ్విరాజ్, గ్రామప్రజలు నవీన్ కుటుంబసభ్యులను అభినం దించారు.

మురికి కాలువలో పడి వ్యక్తి మృతి

కోరుట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని బీమునిదుబ్బ ప్రాంతంలో మురికి కాలువలో పడి అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన గదం ముత్తయ్య (58) అనే వ్యక్తి శనివారం మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం ముత్తయ్య కోరుట్ల పట్టణంలో కూలి పనికి నడుచుకుంటూ వెళ్తుండగా మార్గ మధ్యలో ఫిట్స్ వచ్చి రోడ్డు పక్కన ఉన్న మురికి కాల్వలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల వారు ముత్తయ్యను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతిచెందాడు. స్థానికులు ముత్తయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు బోరున విలపించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముత్తయ్య కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి అధికారి మృతి

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాలనీలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి అధికారి రమేష్‌బాబు(37) మృతి చెందాడు. ఓసీపీ-3 ప్రాజెక్టులో అండర్‌మేనేజర్‌గా పనిచేస్తున్న రమేష్‌బాబు ద్విచక్ర వాహనంపై కిరాణ షాప్‌నకు వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు బలమైనగాయం కావడంతో రమేష్ బాబును గోదావరిఖని ఆసుపత్రికి తరలిండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడు రమేష్ బాబుకు భార్య, కుమార్తె ఉన్నారు.

గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన్న కారు

● ఒకరి మృతి


సందీప్(ఫైల్)

కరీంనగర్ క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలంల మొగ్దుంపూర్ గ్రామశివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికిచెందిన సుంకా సందీప్(26) మృతి చెందినట్లు కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసులవివరాల ప్రకారం.. సందీప్ తోపాటు అతడి స్నేహితులు రాపాక సుభాష్, అనంతగిరి శేఖర్ కారులో సుల్తానాబాద్‌కు వెళ్లి రాత్రి 12 గంటల సమయంలో స్వగ్రామం లక్ష్మీపూర్‌కు వస్తున్నారు. మొగ్దుంపూర్ గ్రామశివారులో ముందు వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని కారు అతివేగంగా ఢీకొంది. దీంతో కారు నడుపుతున్న సందీప్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఇద్దరు స్నేహితులకు గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాలిక ఆత్మహత్య


గౌతమి(ఫైల్)

మల్యాల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం నూకపల్లికిచెందిన కోరెం గౌతమి(14) అనే బాలిక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చింతకుంటలో గల సోషల్‌వెల్ఫేర్ గురుకులంలో 8వతరగతి చదువుతున్న గౌతమి కొంత కాలంగా గొంతునొప్పితో బాధపడుతోంది. దానికి తోడు ఇంటి ఆర్థికపరిస్థితులు బాగా లేవని ఆందోళన చెందుతూ జీవితంపై విరక్తిచెంది శుక్రవారం రాత్రి ఇంటిలో ఉరివేసుకున్నట్లు పోలీసలుఉ తెలిపారు. బాలిక తండ్రి లక్ష్మీనారాయణ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

ఎండపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎండపల్లి మండలం పాతగూడూర్‌లో పొలంవద్ద కాలుజారి గంధం నారాయణ(65) అనే రైతు వ్యవసాయ బావిలో పడి శనివారం మృతిచెందాడు. గ్రామస్తుల కథనం మేరకు.. పాతగూడూర్ గ్రామానికి చెందిన రైతు శనివారం పంపు మోటర్ స్టార్ట్ చేద్దామని పొలం వద్దకు వెళ్లాడు. మోటర్ నడవకపోవడంతో అందులో నీరు పోద్దామని బావిలోకి క్యాన్ పట్టుకొని దిగగా కాలు జారి అందులో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన సాయికిశోర్(27) చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపినవివరాల ప్రకారం.. సాయికిశోర్ ఆన్‌లైన్‌బెట్టింగ్‌లు, యాప్‌లద్వారాలోన్‌లు తీసుకొని ఇబ్బందులు ఎదుర్కొన్నాడని, దీంతో ఈనెల6న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబసభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి, అక్కడినుంచి కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. సాయికిశోర్ తండ్రి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆర్.స్వామి తెలిపారు. మృతునికి భార్యతో పాటు 3నెలల కూతురు ఉంది.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్


దొంగను అరెస్టు చూపిస్తున్న పోలీసులు

జగిత్యాల క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల పట్టణంలో కొన్ని రోజులుగా ఇళ్ల ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను అపహరించిన దొంగను జగిత్యాల పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుడి వద్ద మూడు ద్విచక్రవాహనాలతో పాటు 10గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని చిన్నకెనాల్ వద్ద పట్టణపోలీసులు మధ్యాహ్నం వాహనాల తనిఖీచేస్తుండగా ఓవ్యక్తి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నామన్నారు. విచారణలో జగిత్యాలరూరల్ మండలం తాటిపెల్లి గ్రామానికి చెందిన వడ్లూరి నాగరాజుగా గుర్తించామని ఆయనతెలిపారు. జగిత్యాల పట్టణంలో మూడు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగలించడంతో పాటు మడేలేశ్వర స్వామి ఆలయంలో చోరీకి పాల్పడింది నాగరాజుగా గుర్తించి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మన్మదరావు తదితరులు ఉన్నారు.

జగిత్యాలలో కారు బీభత్సం

జగిత్యాల క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. జిల్లాలోని కథలాపూర్ మండలం దూలూరు గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తి తన కారును అతి వేగంగా నడపుతూ రోడ్డు ప్రక్కన నిలిపిన ఉన్న మరో కారుతో పాటు మూడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అదృష్టవశాత్తు ఎవరికీగాయాలు కాకపోవడం తో పెనుప్రమాదం తప్పింది. బాధితుల ఫిర్యా దు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యం

జగిత్యాల క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చెందిన శ్యామల(43) అనే వివాహిత శుక్రవారం అదృశ్యం అయ్యింది. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. భర్త రాజేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మంత్రం లేదు.. తంత్రం లేదు..

● మూఢ నమ్మకాలపై జాడ లేని చైతన్య కార్యక్రమాలు
● విద్యావంతులు కూడా మూఢ విశ్వాసాలకు బలి



కరీంనగర్ క్రైం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మంత్రం లేదు... తంత్రం లేదు... అంతా మూఢ విశ్వాసమే. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా ప్రజలు మూఢ నమ్మకాలతో మోసపోతున్నారు. కొందరు దొంగ బాబాలు మంత్రాలు.. తంత్రాలు అంటూ అమాయకుల బలహీనతలను క్యాష్ చేసుకుంటున్నారు. ప్రజల్లో మూఢవిశ్వాసాలు ఉన్నంత కాలం మోసగాళ్లు ఇలాగే చెలరేగిపోతారు. మూఢ నమ్మకాల నిర్మూలన కోసం పోలీసు, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా అటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యంబారిన పడినా మంత్రాలు, తాయెత్తులు అంటూ తిరుగుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. విద్యావంతులు, ఉన్నత చదువులు చదివిన వారూ మూఢనమ్మకాలను విశ్వసిస్తున్నారు. కుటుంబ సభ్యులకు ఆరోగ్యం బాగాలేకున్నా క్షుద్ర పూజారులను ఆహ్వానించి పూజులు జరిపించుకుంటున్నారు. మూఢ విశ్వాసాలు, గుప్తనిధుల పేరిట హత్యలూ జరుగుతున్నాయి. ఇలాంటివి జరిగిన ప్పుడు పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప మూఢ విశ్వాసా లపై ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్ర మాలు నిర్వహించడం లేదని ప్రజలు, వివిధ సంస్థల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్‌లో ఇటువంటి మోసాలు జరగకుండా పోలీసులు, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థలు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

● మంత్రాలు.. గుప్త నిధులంటూ వసూళ్లు

కొత్తపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో దొంగస్వాములు ఒక వ్యక్తి బలహీనతలను ఆసరగా చేసుకుని అతని తల్లిదండ్రులు అనారోగ్యానికి గుప్తనిధులే కారణమంటూ భయపెట్టాడు. ప్రత్యేక పూజలు చేయాలంటూ 15.3 లక్షల రూపాయలను అతడి వద్ద నుంచి తీసుకున్నాడు. ఇంటి పక్కనే గుప్తనిధిగా క్వింటాలు బంగారం కడ్డీ ఉందని, దానిని వెలికితీయాలంటే మరికొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించాలని మరిన్ని డబ్బులు చేశాడు. అతడు తన వద్ద డబ్బులు లేవనడంతో బెదిరింపులకు పాల్పడ్డారు. ఒక డబ్బాను చూపించి ఇందులో బంగారు కడ్డీలున్నాయంటూ నమ్మబలికారు. అనుమానంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో గుట్టురట్టయింది. పోలీసులు వారి ఆట కట్టించి ఐదుగురు నిందితులను కటకటాల్లోకి పంపించారు. నిందితులు గతంలో కామారెడ్డి, రాజన్నసిరిసిల్ల, సిద్దిపేట తదితర జిల్లాల్లో ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అమాయకుల వద్ద కోట్లరూపాయలు వసూలు చేసినట్లు సమాచారం.

కొన్నేళ్ల క్రితం ఒక మహిళకు మంత్రాలు వస్తాయని, ఆమె మంత్రాలు చేయడంతో తమ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు సూటిపోటి మాటలతో మానసికంగా వేధించారు. చుట్టూ ఉన్న సమాజం కూడా అదే నిజమని ఆ కుటుంబాన్ని వెలివేసే విధంగా చూసింది. చివరకు బంధువులు కూడా అనుమానించారు. ఈ అవమానాలు తట్టుకోలేక ఆ మహిళ, ఆమెభర్త వారి ముగ్గురు కూతుళ్లకు ఉరివేసి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ దిగ్ర్భాంతికి గురి చేసింది. ఇటువంటి మూఢ విశ్వాసాలపై చైతన్యంతులను చేసే అవగాహన కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టకపోవడంతో ప్రజలు మోసపోతున్నారు. మూఢ విశ్వాసాలకు కుటుంబాలు, అమాయకులు బలవుతున్నారు.

● మూఢ నమ్మకాలను విశ్వసించవద్దు

- సి రామరాజు, జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకుడు

గుప్త నిధులు అనేవి ఎక్కడా లేవు. చాలా మంది గుప్త నిధులు ఉన్నాయని నమ్మి వాటి కోసం తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నిస్తుం టారు. ఇవన్నీ అపోహలు మాత్రమే. ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీయా లని, లేదంటే మీ ఇంట్లో ఉన్నవారు కూడా మరణిస్తారని కొందరు మోసం చేస్తుంటారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందింది కాబట్టి శాస్త్రీయంగా వ్యక్తులు జీవించాలి. కష్టపడి పని చేసి ఉపాధి అవకాశాలు పొంది ఆర్థికంగా అభి వృద్ధి చెందాలి. మూఢ నమ్మకాలను విశ్వసించి ఎవరూ మోసపోవద్దు.

'శాతవాహన'లో దోస్త్ రెండో విడత ప్రవేశాలు

గణేశ్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సుల ప్రవేశాల్లో భాగంగా దోస్త్ రెండో విడత చేపట్టినట్లు కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో మొత్తం 36,060 సీట్లకు మొదటి విడత 5,931 సీట్లను కేటాయించగా 4,334 మంది విద్యార్థులు అడ్మిషన్ ఖరారు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇంకా 31,726 సీట్లు ఖాళీగా ఉండగా రెండో విడతలో 4,334 సీట్లను కేటాయించామని తెలిపారు. రెండో విడతలో 13 ప్రభుత్వ కళాశాలల్లో 210 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. 3 ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలల్లో 961 మంది విద్యార్థులకు సీట్లు, 60 ప్రైవేటు కళాశాలల్లో 3,163 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని వివరించారు. రెండో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 18వ తేదీలోగా సీట్లు రిజర్వ్ చేసుకోవాలని లేనిపక్షంలో రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని తెలిపారు.

డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోసం 17 వరకు వెబ్ ఆప్షన్స్

తిమ్మాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్), ప్రైవేటు డీఎల్‌ఎడ్ కళాశాలలో రెండు సంవత్సరాల కోర్సు డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఇఎల్ఇడి), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఇ) మొదటి సంవత్సరం 2025-26లో చేరుటకు నిర్వహించిన డీఈఈసెట్-2025 నందు ఉత్తీర్ణులై ఇప్పటివరకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్న అభ్యర్థులు ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ ఆప్షన్స్ సంబంధిత డీఈఈసెట్-2025 వెబ్‌సైట్ ద్వారా జూన్14 నుంచి 17వరకు పెట్టుకోవచ్చు అని తెలిపారు. సీట్ల కేటాయింపు జూన్ 20న జరుగుతుందని, సీట్ పొందిన అభ్యర్థులు జూన్21 నుంచి 24లోగా ఫీజు చెల్లించి అలాట్మెంట్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకొని సంబంధిత కళాశాలలో అడ్మిషన్ పొందాలని తెలిపారు.



నాన్నకు ప్రేమతో..

- ప్రేమకు చిరునామా.. భవిష్యత్‌కు పునాది..
- నేటి యువతకు నాన్నే ఆదర్శం..
- నేడు ఫాదర్స్ డే..

"తొమ్మిది నెలలు మీ అమ్మ నిన్ను కడుపులో పెట్టుకొని మోసింది.. కానీ నేను కన్నుమూసే వరకు జీవితాంతం నిన్ను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాను బిడ్డా.."

సిరిసిల్ల/కరీంనగర్ కల్చరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): బిడ్డను నవమోసాలు మోసేది తల్లి.. జీవితాన్ని మోసేవాడు తండ్రి.. తన పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చాలని నిరంతరం తహతహలాడుతూ వారికి భరోసాగా నిలుస్తున్నాడు. నేటి యుతవ తండ్రినే రోల్‌మోడల్‌గా తీసుకుంటోంది. జూన్ మూడో ఆదివారం ఫాదర్స్‌డేగా జరుపుకుంటున్నారు.

చిన్నారులపై ప్రభావం..

ఇప్పుడు పిల్లలకు తండ్రి రోల్ మోడల్‌గా నిలుస్తున్నారు. పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావం ఎంతో ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. యుక్త వ యసులో తండ్రి చేస్తున్న పనులను గమనిస్తుంటారు. వారినే అను సరించడం మంచి చెడ్డలను గమనించి నేర్చుకుంటున్నారు. పిల్లలను ప్రేమించని తండ్రి ఎవరూ ఉండరు. ఆ ప్రేమను వ్యక్తపరచకపోవడం వల్ల పిల్లల్లో భయం పెరుగుతుంది. పిల్లలతో ప్రేమగా నవ్వడం, మంచి పనులకు హత్తుకోవడం ప్రేమతో క్రమశిక్షణ నేర్పడం ఎంతో మంచిది.

ఫాదర్స్ డే నేపథ్యం..

వాషింగ్టన్ సమీప గ్రామంలో హెన్సీజాక్సన్‌స్మార్ట్, విలియమ్ స్మార్ట్ అనే దంపతులు నివసిస్తుండేవారు. వారికి ఆరుగురు సంతానం. చివరి అమ్మాయి సనోరాస్మార్ట్‌డాడ్ ఆరు నెలల వయస్సున్నప్పుడు తల్లి హెన్సీ జాక్సన్‌స్మార్ట్ చనిపోయింది. మిగిలిన ఐదుగురు అమ్మాయిలు 14 సంవత్సరాల వయస్సులోపు పిల్ల లే. పిల్లలందరిని తండ్రి విలియమ్స్ స్మార్ట్ తల్లిలేని లోటు తెలియకుండా పెంచి పెద్దచేశాడు. సనోరాస్మార్ట్‌డాడ్ తన తండ్రి గౌరవార్థం 1909లో ఫాదర్స్ డేను జరిపింది. 1910నాటికి వాషింగ్టన్‌లో చాలా మంది ఈ దినోత్సవాన్ని నిర్వహించడం మొదలు పెట్టారు. 1924లో అప్పటి అమెరికా అధ్యక్షుడు కాల్విన్ కొలిడ్జ్ ఈ దినోత్సవాన్ని జూన్ నెల లో మూడో ఆదివారం జరపాలని సూ చించారు. విలియమ్ స్మార్ట్ జూన్ నెలలోనే జన్మించాడు. 1966లో అప్పటి అమెరికా అధ్యక్షు డు లిండాన్ జాన్సన్ ఫాదర్స్ డేపై అధికార ప్రకటన చేశారు.



పిల్లల్ని అర్థం చేసుకోవాలి

- చింతోజు భాస్కర్ లోక్ అధాలత్ సభ్యుడు సిరిసిల్ల



పిల్లల్ని అర్థం చేసుకోవాలి. మార్గదర్శిగా దిశానిర్దేశం చేస్తూ అన్ని విషయాల్లో మేమున్నామని భరోసా కల్పించాలి. అప్పుడే పిల్లలు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తారు.

నాన్న స్నేహితుడిలా ఉండాలి

- గుజ్జె రాంప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్



చిన్నతనంలో మార్గదర్శిలా ఉండే తండ్రి. ఒక దశలో పిల్లలకు స్నేహితుడిగా ఉండాలి. అప్పుడే వారికి దగ్గర కాగలం. ఆలోచనలను అర్థం చేసుకొని సలహాలు ఇస్తూ మంచి మార్గంలో నడిపించగలుతాం.

ప్రేమను పంచేవాడు...

- బుస్స పవన్, వ్యాపారి



నాన్న ఎప్పుడూ ప్రేమగా చూసేవాడు. ముందుకు వెళ్లడం కోసం తాపత్రయ పడేవాడు. స్నేహితుడిగా పలు విషయాలపై చర్చించుకునే వాళ్లం. ఎప్పుడూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నీ తానై చూసుకునేవాడు.

HAPPY Father's Day

మా బాపే నాకు స్ఫూర్తి

- డాక్టర్ నలిమెల భాస్కర్, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, బహుభాషావేత్త



పైకి చూడటానికి నాన్నలందరూ కఠినాత్ములైనా వాళ్ళంతా లోలోపల ఆత్మ గల్ల తండ్రులు. నాన్నల హితోక్తులు చిన్నప్పుడు విన్నప్పుడు కర్ణకఠోరంగానే ఉంటాయి. మా బాపు రామచంద్రం మా కుటుంబానికి ఎనుగర్ర. నాకు స్ఫూర్తి ప్రదాత. తన కడుపు కట్టుకొని నా కడుపు నింపిన ప్రత్యక్ష దైవం.

కనిపించే దైవం..

- డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, ప్రముఖ సాహితీవేత్త, విశ్రాంత రీడర్



తల్లి చంకనుంచి దించి అరుగు మీద నుంచి వేలు పట్టుకుని బయటకు నడిపించి అవతలి ప్రపంచాన్ని చూపించేది బాపు. తల్లి తర్వాత తర్వాతి గురువు బాపు. అక్షరాలు నేర్పించి పాఠాలను, బతుకు పాఠాలను నేర్పాడు. జీవితమంతా సంతానానికి ధారపోసేది బాపు. నాన్న, అయ్య, బాపు పిలుపేదైనా ఆయనే కనిపించే దైవం.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే హైడ్రా తరహా చర్యలు

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కొత్తపల్లిలో కబ్జాకు గురైన రోడ్డును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

తిమ్మాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్లాట్ల పేరుతో ప్రభుత్వ భూములను, పేదల స్థలాలను ఆక్రమించే వారిపై హైదరాబాద్ తరహాలో హైడ్రా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆక్రమిత రోడ్డుపై వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొత్తపల్లి గ్రామంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్ల మధ్య రోడ్డు కోసం ప్రభుత్వ భూమిని, రోడ్డును ఆక్రమించడంపై గ్రామస్థులు ఎమ్మెల్యే కవ్వపల్లికి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో అధికారులు సర్వే చేపట్టి చర్యలు తీసుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందిస్తూ రియల్ ఎస్టేట్ పేరుతో రాజకీయ ముసుగులో భూకబ్జాలు చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. స్వాధీనం చేసుకున్న రోడ్డుపై త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

భాషోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్వామి యాదవ్

రాయికల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఇరవై నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని పండిత పరిషత్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో శనివారం రాష్ట్ర శాఖ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 1/2005 యాక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేదీ నుంచి ఆర్థిక భారం లేని నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, గంట్యాల ప్రసాద్ పాల్గొన్నారు.

బెస్ట్ ఫిలిం క్రిటిక్ గద్దర్ అవార్డు అందుకున్న డాక్టర్ పొన్నం రవిచంద్ర



అవార్డు అందుకుంటున్న డాక్టర్ పొన్నం రవిచంద్ర

కరీంనగర్ కల్చరల్, ఆంధ్రజ్యోతి 14: కరీంనగర్‌కు చెందిన డాక్టర్ పొన్నం రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా గద్దర్ పేరిట ఇస్తున్న అవార్డులలో భాగంగా 2024 సంవత్సరానికి బెస్ట్ ఫిలిం క్రిటిక్ గద్దర్ అవార్డు అందుకున్నారు. శనివారం హైదరాబాద్ హైటెక్ సిటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజ్ చేతుల మీదుగా రవిచంద్ర అవార్డు స్వీకరించారు. ఈ అవార్డు దక్కడం పట్ల కఫిసా బాధ్యులతో పాటు పలు సాంస్కృతిక, కళా, ఆధ్యాత్మిక, సేవా సంస్థల బాధ్యులు, నగరవాసులు అభినందనలు తెలిపారు.

నీట్ ఫలితాల్లో అల్ఫోర్స్ అఖండ విజయం

సుభాష్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన నీట్-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు అఖండ విజయం సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని వావిలాలపల్లి అల్ఫోర్స్ మేయిన్ క్యాంపస్‌లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ఠమైన ప్రణాళికతో చేస్తున్న విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంఠితదీక్ష, పట్టుదలతో ఇంతటి ఘన విజయాన్ని సాధించినట్లు చెప్పారు. తక్కువమంది విద్యార్థులతో అధిక సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనమన్నారు. నీట్, ఐఐటీ ఏదైనా విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్ అని, ఇప్పటి వరకు ప్రకటించిన అన్ని ఫలితాల్లో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న అల్ఫోర్స్‌ను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



నీట్ టాపర్లను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

● డాక్టర్ కావాలన్నది నా లక్ష్యం

- వంగ శశాంక్‌రెడ్డి (599 మార్కులు), ఆల్‌ఇండియా 1475 ర్యాంకు



చాలా సంతోషంగా ఉంది. డాక్టర్ కావాలన్నది నా లక్ష్యం. దాని కోసం చాలా కష్టపడి చదివాను. మా నాన్న జియాలజిస్టు, అమ్మ గృహిణి. వారు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. లెక్చరర్ల సహకారం మరువలేనిది.

● ప్రజలకు సేవ చేయాలని

బోగ వర్షిత్(566 మార్కులు), ఆల్ ఇండియా 9,637 ర్యాంకు



ప్రజలకు సేవ చేయాలని, ఎంతకష్టమైనా నీట్‌లో ర్యాంకు సాధించాలని రోజుకు 13 గంటలు చదివాను. నాన్న ప్రైవేటు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ గృహిణి. మా కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రోత్సహించారు. లెక్చరర్ల సహకారం మరువలేనిది.

● రేడియాలజిస్టు అవుతా...

- అదిబ ఫిర్దోస్ (553 మార్కులు), ఆల్ ఇండియా 10,931 ర్యాంకు



రేడియాలజిస్టు డాక్టరు కావాలన్నది నా కల. మా అక్క ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోంది. మా అక్కనే ఆదర్శం. లెక్చరర్ల సహకారంతో ర్యాంకు సాధించా.

● సైకియాట్రిస్టును అవుతా..

- మైథిలి(535 మార్కులు), ఆల్ ఇండియా 20,172 ర్యాంకు



సైకియాట్రిస్టును కావాలన్నది నా కల. అందుకు తగిన విధంగా కష్టపడి చదివాను. మా నాన్న రైతు, అమ్మ గృహిణి. వారు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. లెక్చరర్లు సహకారం మరువలేనిది.

నీట్‌లో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ

భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్-2025లో ట్రినిటి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి ర్యాంకులు సాధించారు. శనివారం కళాశాల ఆవరణలో అత్యుత్తమ మార్కులు, ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి అభినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల ట్రినిటి అందించే శిక్షణ కార్యక్రమాలతో మెరుగైన ర్యాంకులు సాధించారన్నారు. ట్రినిటిలో అందించే శిక్షణపద్ధతులతో, మెరుగైన విద్యా వాతావరణం వారికి తోడ్పడిందన్నారు. చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం విద్యార్థుల కృషికి, అధ్యాపకుల అంకితభావానికి తల్లిదండ్రుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. నీట్ పరీక్షల్లో కళాశాలకు చెందిన బి.కార్తిక్ 519మార్కులు, ఎం.మానస 504, చంద్రశేఖర్ 501, అశ్విత 488, గౌతమి 471, శ్రీకాంత్ 470, శివప్రసాద్ 469 మార్కులు, అఖిల్ 469, హరిశ్చంద్ర 463, అభినయ 461 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటి అధినేత దాసరి మనోహర్‌రెడ్డి

సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుక్మాపూర్ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థులు కార్టూన్ మేకింగ్, బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి విద్యార్థి విజయ్ హైదరాబాద్‌లో జరిగిన వేదిక మ్యాథ్స్‌అండ్ కార్టూన్ మేకింగ్‌లో బెస్ట్‌పెర్ఫార్మర్‌గా ట్రోఫీ గెలుచుకున్నాడు. ఇంటర్ విద్యార్థి నరేషన్ జూనియర్స్ స్టేట్ లెవల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో అప్‌కమింగ్ బాక్సర్‌ట్రోఫీని అందుకున్నాడు. 9వతరగతి విద్యార్థి దుర్గరాజ్ రాష్ట్ర జూనియర్ హాకీ టోర్నమెంట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రత్యేక బహుమతి అందుకున్నాడు. విద్యార్థులను పీడీప్రిన్సిపాల్ కాళహస్తి అభినందించారు.

డబుల్‌రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో



గుండ్లపల్లి స్టేజీవద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

గన్నేరువరం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లపల్లి స్టేజీ నుంచి పొత్తూరు వరకు నిలిచిపోయిన డబుల్‌రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో గుండ్లపల్లిలో రాస్తారోకో చేపట్టారు. మండల ప్రజలు కంకరరోడ్డుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి డబుల్‌రోడ్డు పనులను పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

లోక్ అదాలత్‌లో ఒక్కటైన దంపతులు



కోరుట్లలో న్యాయమూర్తి ఎదుట దంపతులు

కోరుట్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మనస్పర్థలతో దూరమైన దంపతులు కోరుట్ల పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ వేదిక ద్వారా న్యాయమూర్తి సమక్షంలో ఒక్కటయ్యారు. శనివారం న్యాయమూర్తి పావని ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో నమోదైన కేసులను రాజీమార్గం ద్వారా న్యాయమూర్తి పావని పరిష్కరించారు. రాయికల్ మండల కేంద్రానికి చెందిన మామిడిపల్లి రాము, మేడిపల్లి మండలం కట్లకుంట్ల గ్రామానికి చెందిన హరిణి దంపతుల మధ్య కుటుంబ కలహాలు రావడంతో పోలీస్ స్టేషన్‌లో గతంలో మేడిపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో న్యాయవాదుల సమక్షంలో న్యాయమూర్తి పావని కౌన్సెలింగ్ నిర్వహించి దంపతులను ఒక్కటి చేశారు. అనంతరం దంపతులను న్యాయమూర్తి పావని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భైరీ విజయ్ కుమార్, సభ్యులు కొంపల్లి సురేష్, చింతకింది ప్రేమ్, చిలివేరి రాజశేఖర్, కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానంద్‌లతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడలో భక్తులతో సందడిగా మారిన ఆలయం



కొండగట్టులో క్యూలైన్‌లో భక్తులు



ధర్మపురిలో పూజలు చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వేములవాడ కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులతో ఆలయ ధర్మగుండం, కల్యాణకట్ట భక్తులతో సందడిగా కనిపించింది. ధర్మదర్శనం, కోడెమొక్కు, శీఘ్ర దర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు ముందుగా శ్రీలక్ష్మీ గణపతిని, తరువాత శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపార్వతి దేవి అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ఒడి బియ్యం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడెమొక్కు చెల్లించుకుని తరించారు. పరివార దేవతాలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

కొండగట్టు ఆలయంలో...

మల్యాల: కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా కొనసాగగా వాహనాలతో జైజంక్షన్ వద్ద ఇబ్బందులు పడ్డారు. భక్తులు అంజన్నతో పాటు బేతాళుడు, రాముల వారిని దర్శించుకున్నారు.

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు. కాగా భక్తుల రద్దీలో తప్పిపోయిన దుబ్బాకకు చెందిన మూడేళ్ల బాలుడిని నగేశ్ అనే పాత్రికేయుడు అవుట్ పోస్టు పోలీసుల సహాయంతో బాలుడి తల్లిదండ్రులకు అప్పగించాడు.

ధర్మపురి క్షేత్రంలో...

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. దీంతో స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, అను బంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అభిషేకాది పూజలు చేశారు. యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనెపోసి పూజలు జరిపారు. స్వామివారిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనా ర్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం సందర్శించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

కరీంనగర్ క్రైం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రాంతానికి చెందిన కోట సందీప్ ఫిబ్రవరి 22న తన సెల్‌ఫోన్ పోగొట్టుకుని కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఐ నిరంజన్‌రెడ్డి ఆదేశాలతో కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీతో ఆ ఫోన్‌ను వరంగల్‌లో ఉన్నట్లు గుర్తించారు. ఆ ఫోన్‌ను తెప్పించగా బాధితుడికి శనివారం సీఐ నిరంజన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్‌ను వెదికిపట్టుకోవటంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.

రెడ్‌క్రాస్ సొసైటీకి రెండు అవార్డులు



గవర్నర్ నుంచి అవార్డు అందుకుంటున్న రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్

సుభాష్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రెండు అవార్డులు అందుకున్నట్లు సొసైటీ బాధ్యులు ప్రకటించారు. అందులో ఒకటి రక్తదానం చేయడానికి మోటివేట్ చేయడం, రెండవది ఐఎస్ఓ సర్టిఫికెట్. శనివారం ఈ అవార్డును కరీంనగర్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మెన్ పెండ్యాల కేశవరెడ్డి హైదరా బాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలియచేశారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు



అభిషేకం చేస్తున్న పూజారి

కరీంనగర్ కల్చరల్, జూన్14, (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ఆలయాల్లో శనివారం సంకటహర చతుర్థి పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

కరీంనగర్ రూరల్: మండలంలోని గోపాల్‌పూర్‌లో శనివారం సంకష్ట చతుర్దశి పూజలు వైభవంగా నిర్వహించారు. గణేశ్ విగ్రహానికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, గొంటి లక్ష్మణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నగునూర్ శివారులోని దుర్గా భవానీ ఆలయంలోని లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారలకు విశేష అభిషేకం, పపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ పూజారులు వైభవంగా నిర్వమించారు. ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

మంత్రి వివేక్‌కు నాయకుల సన్మానం



మంత్రి వివేక్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

కరీంనగర్ అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, మాల సంఘం నాయకులు శనివారం కరీంనగర్ బైపాస్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. మంత్రిగా నియామకమైన తర్వాత మొదటిసారి చెన్నూరు నియోజకవర్గానికి వెళ్తున్న ఆయన మార్గమధ్యలో కరీంనగర్‌లో ఆగారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు వెన్న రాజా మల్లయ్య మాట్లాడుతూ క్యాబినెట్‌లో వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు స్థానం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్‌కుమార్, నాయకులు శంకర్, ప్రవీణ్, విక్టర్, భూమయ్య, శ్రీనివాస్, రవీందర్, రాజకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి తండ్రి వెంకటస్వామి బాటలో పయనించాలన్నారు. న్యాయవాది గడ్డం లక్ష్మణ్, డీఈ జనార్దన్, శ్రీధర్, బోయినపల్లి చంద్రయ్య, నల్లాల శ్రీనివాస్, గజ్జల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మంచి విత్తనాలతోనే అధిక దిగుబడి

(1వ పేజీ తరువాయి)

ఎకరాల్లో సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మండలంలో ఎస్సారెస్పీ కాలువలతోపాటు చెరువు పారకం, వ్యవసాయ బావులు, వ్యవసాయ బోర్ల ఆధారంగా రైతులు పంటలు సాగు చేస్తున్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

- సునీత, ఏడీఏ, హుజూరాబాద్

రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి. సరైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. ఎరువుల దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్లులు తీసుకొని భద్రపరుచుకోవాలి. ప్రభుత్వం బీజీ-3 విత్తనాలను నిషేధించింది. గ్రామాల్లో ఎవరైనా బీజీ-3 విత్తనాలు అమ్మితే వ్యవసాయాధికారులకు సమాచారం అందించాలి. వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాతనే విత్తనాలు వేసుకోవాలి.

● న్యూస్‌బాక్స్

రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

కరీంనగర్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని ఆల్ ఇండియా రెడ్డి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బీరెడ్డి కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పాలకవర్గం ఏర్పాటు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రఫుల్ దేశాయ్‌ని మండల కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, రూరల్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, దుర్శేడ్ అధ్యక్షుడు హరీష్‌గౌడ్, అమీర్ పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

కరీంనగర్ రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశ నిమిత్తం కరీంనగర్ మండలం స్థాయి ఎంపిక పోటీలు ఈనెల 17,18 తేదీల్లో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోనిర్వహించనున్నట్లు ఎంఈవో రవీందర్, మండల క్రీడాకార్యదర్శి రమేష్ తెలిపారు. వివారాలకు మండల క్రీడా కార్యదర్శి రమేష్‌ను 9948749943 నంబరులో సంప్రదించాలని కోరారు.

రేపు వరసిద్ధి వినాయకస్వామి ఆలయ వార్షికోత్సవం

కరీంనగర్‌కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రకాశం గంజ్ వరసిద్ధి వినాయకస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. ఆదివారం దారం సుశీల ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ రఘురామన్ సౌజ న్యంతో 8 ఏళ్ల లోపు విద్యార్థులకు గణపతి 21 నామాలపై పరీక్ష, 9 నుంచి 13 సంవత్సరాల విద్యార్థులకు గణేశ పంచరత్న మాలపై పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

అల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



పట్టాలు అందజేస్తున్న ఎస్‌యూ వైస్ చాన్స్‌లర్ ఉమేష్‌కుమార్, అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి

భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం గ్రాడ్ గాలా-25 గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. వేడుకలను శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్, అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి జీవితంలో ఉన్నత ఆశయాలను రూపొం దించుకొని వాటికి అనుగుణంగా కృషి చేయాలన్నారు. అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పోస్టు గ్రాడ్యుయేషన్ రీసెర్చ్‌తోపాటు ఉద్యోగ సాధనకు కృషి చేయాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ సాధ నకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కళా శాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జార్జ్ పాఠశాలలో రక్తదాన శిబిరం



శిబిరాన్ని పరిశీలిస్తున్న పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి

భగత్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ (సీబీఎస్ఈ) పాఠశాలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఎంజీఆర్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానంతో అనేక లాభాలు ఉంటాయన్నారు. 31 మంది అధ్యాపక బృందం రక్తదానం చేసినట్లు చెప్పారు.

సుభాష్‌నగర్: రక్తదానం ప్రాణదానం చేయడమేనని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి పుట్కూరి రాధాకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కరీంనగర్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

రహ్మత్ హుస్సేన్‌కు సుడా చైర్మన్ శుభాకాంక్షలు



రహ్మత్ హుస్సేన్‌ను సన్మానిస్తున్న సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన రహ్మత్ హుస్సేన్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి శుభాంకాంక్షలు తెలిపారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఉన్న రహ్మత్ హుస్సేన్‌కు టీపీసీసీలో చోటు దక్కడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నానని, భవిష్యత్‌లో పార్టీ కోసం పని చేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ తాజ్, శ్రవణ్ నాయక్, మిరాజ్, సుదర్శన్, కీర్తి కుమార్, ఆమీర్, ఇమ్రాన్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ భూంరెడ్డి సేవలు మరువలేనివి

కరీంనగర్ టౌన్/భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ భూంరెడ్డి సేవలు మరువలేనివని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బండ గోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహం వద్ద భూంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కాంతాల సత్యనారాయణ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, నంది తిరుపతిరెడ్డి, గోగూరి బాపు రెడ్డి, కాసర్ల మధుకర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, దారం జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆయిటి సినుకులు' పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఉదయ సాహితీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన శనివారం ఫిలింభవన్‌లో విశ్రాంత ఉపాధ్యాయుడు గోల్కొండ రాములు రాసిన 'ఆయిటి సినుకులు' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ గౌరవా ధ్యక్షుడు, విమర్శకుడు దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ సామాజిక చైతన్యంలో కవుల పాత్ర కీలకమని, రాములు తన అనుభవంతో రాసిన కవితలు సమాజ జాగృతికి తోడ్పడు తాయని అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్ జేడీ సత్యనారాయణరెడ్డి, సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మేజర్ సంజీవ్, రాజేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత, కిషన్ పాల్గొన్నారు.

డివిజన్ల పునర్విభజన అభ్యంతరాలను పరిశీలించాలి

కరీంనగర్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలో ఇటీవల చేపట్టిన డివిజన్ల పునర్విభజనలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించాలని మాజీ మేయర్, బీజేపీ నాయకుడు సునీల్‌రావు కోరారు. శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కై డివిజన్ల పునర్విభజనలో హద్దులు మార్చేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సమంజసం కాదని అన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి డివిజన్ల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తే బీజేపీ పక్షాన ఆందోళన చేస్తామని తెలిపారు.

జపాన్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు పారమిత విద్యార్థి ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు

భగత్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): నగరంలోని పారమిత హెరిటేజ్ సీబీఎస్ఈ విద్యార్థిని శుభశ్రీ జపాన్ సకురా సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైంది. రైతుల కోసం అగ్రో మెషిన్‌ను రూపొందించింది. ఇన్‌స్పైర్ మానక్ అవార్డులో భాగంగా ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ నిర్వహించనున్న సకురా సైన్స్ ఎక్చేంజి ప్రోగ్రాంలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు. గైడ్‌టీచర్ లలిత్ మోహన్ సాహు, డీఈవో మొండయ్య, సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, జిల్లా విద్యాశాఖ కార్యదర్శి స్వదేశ్‌కుమార్, పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, ప్రాచీ, రమణ, రాకేష్, వీయూఎం ప్రసాద్ వినోద్‌రావు, టీఎస్‌వీ రమణ, హన్మంతరావు అభినందించారు.

రాష్ట్ర శ్రీవైష్ణవ సేవా సంఘం జేఏసీ చైర్మన్‌గా కృష్ణమాచార్యులు



కరీంనగర్ కల్చరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, శ్రీవైష్ణవ సేవా సదనంలో శనివారం నిర్వహించిన ఆత్మగౌరవ సభ, విస్తృత స్థాయి సమావేశంలో కరీంనగర్‌కు చెందిన పీచర కృష్ణమాచార్యు లను తెలంగాణ రాష్ట్ర శ్రీవైష్ణవ సేవా సంఘం జేఏసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సంఘ పెద్దలు, నాయకులు, శ్రీవైష్ణవ కులబాంధవులు అభినందనలు తెలిపారు. తన నియా మకానికి సహకరించిన వారికి కృష్ణమాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అబద్ధాలతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కరీంనగర్ టౌన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో అన్నివర్గాలను మోసం చేస్తోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. శనివారం కరీంనగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు, రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి, మొక్కుబడిగా ఒకసారి రైతు భరోసా ఇచ్చి నాలుగు పంటలకు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతు భరోసా ఇస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎంత మంది ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిష్మతి విద్యార్థులకు ఉద్యోగాలు



విద్యార్థులతో జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు

తిమ్మాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీఅండ్‌సైన్స్ కళాశాలకు చెందిన సుమారు 100మంది విద్యార్థులకు 25 బహుళజాతీ సంస్థల్లో భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించినట్లు విద్యాసంస్థలచైర్మన్ జువ్వాడి సాగర్ రావు తెలిపారు. ఎన్విడియా, క్యాడన్స్, క్వాల్కమ్, టార్గెట్, ఇన్ఫోసిస్, క్యాప్ జెమిని, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి బహుళజాతి సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. సంవత్సరానికి రూ.52లక్షలు, కనిష్టంగా రూ.3.50లక్షల రూపాయల వేతనాలతో ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఇంకా మరిన్ని బహుళజాతి సంస్థలలో తమ విద్యార్థులు ఉద్యోగాలను పొందడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్‌సాయి, ప్రిన్సిపాల్ టి.అనిల్‌కుమార్, డీన్ వీకే వైశాలి, విభాగధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

కల్వర్టు నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడు?



మామిడాలపల్లిలో నిర్మాణదశలోనే ఉన్న కల్వర్టు

వీణవంక, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న కల్వర్టు పనులు నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం భారీవర్షాలు కురవడంతో తాత్కాలికంగా వేసిన రోడ్డు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. సంవత్సరకాలంగా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం మొదల వడంతో వరదలకు కొట్టుకుపోగా మిగిలిన తాత్కాలికంగా వేసినరోడ్డు పూర్తిగా బురదమయమవుతోందని.. ద్విచక్ర వాహనా దారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డిగ్రీ ఫలితాల్లో చాణక్య విద్యార్థుల ప్రతిభ

జమ్మికుంట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో చాణక్య డిగ్రీకళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. వి పావని ఎంపీసీఎస్ అయిదవ సెమిస్టర్‌లో 9.21జీపీఏ, సమీరా బికామ్ (కంప్యూటర్) ఒకటవ సెమిస్టర్‌లో 9.18జీపీఏ, ఎండీ అంజూమ్ బీకామ్ (కంప్యూటర్) మూడవ సెమిస్టర్‌లో 9.12జీపీఏసాధించి హుజూరాబాద్ డివిజన్‌లో మొదటి స్థానంలో నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది.

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవు

జమ్మికుంట, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేరు చెప్పి కావాలనే కొంతమంది బద్నాం చేస్తున్నారని, గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయని అపోహలు సృష్టిస్తున్నారని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్‌బాబు తమ నాయకుడని, పార్టీకి చెడ్డపేరు తీసుకు వచ్చే విధంగా ఎవరు వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉత్తమ విద్యను అందిస్తున్న వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్



డాక్టర్ పోల్సాని సుధాకర్‌రావు

సుభాష్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణలో తొలి సీబీఎస్ఈ ఉన్నత పాఠశాల అయిన వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ నాలుగు దశాబ్దాలకు పైగా ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యనందిస్తోంది. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వెల్చాల కొండలరావు సంకల్పంతో 42 సంవత్సరాల క్రితం కరీంనగర్‌లో కేంద్రీయ విద్యావిధానాన్ని అనుసరించి (సీబీఎస్ఈ) పాఠశాలను స్థాపించారు. ఈ ప్రాంతం వారికి సీబీఎస్ఈ విధానాన్ని పరిచయం చేయడం ద్వారా జాతీయ స్థాయిలో ఇక్కడి విద్యార్థులను తయారు చేయాలనే ఒక దార్శనిక దృక్పథంతో ఉన్నత విద్యావంతుడు, శిశు వైద్యుడు (పిడియాట్రీషియన్) డాక్టర్ పోల్సాని సుధాకర్‌రావు అధ్యక్ష పర్యవేక్షణలో, కరీంనగర్‌కు చెందిన ప్రముఖ సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ డి రఘురామన్ సలహా సంప్రదింపులతో ఈ విద్యా సంస్థను ప్రారంభించారు. 42 సంవత్సరాలుగా అత్యుత్తమమైన ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారు. జగిత్యాల రోడ్డు పక్కన విశాలమైన ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పర్యావరణంతో అధునాతనమైన సౌకర్యాలతో ఉన్న తరగతి గదుల్లో వివేకానంద పాఠశాల కొనసాగు తోంది. అత్యాధునికమైన కంప్యూటర్ లాబ్, రోబోటిక్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బయాలజీకి వేర్వేరుగా ప్రయోగశాలల ఉన్నాయి. ఈ ప్రయోగశాలలను విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల పరికరాలతో ఏర్పాటు చేశారు. పత్రికలు, పుస్తకాలతో మంచి గ్రంథాలయం ఉంది. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ క్రీడామైదానాలు పాఠశాల ఆవరణలో ఉన్నాయి. అనుభవజ్ఞులైన క్రీడా ఉపాధ్యాయులు విద్యార్థులకు నిత్యం శిక్షణ ఇస్తారు. పలు ఇండోర్ గేమ్స్‌లో అధునాతన పరికరాలతో శిక్షణ ఇస్తారు. సాంస్కృతిక కళారంగాల్లో విద్యార్థులను తీర్చి దిద్దేందుకు అను భవజ్ఞులైన ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి సంగీతం, ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఆత్మరక్షణ క్రీడ అయిన కరాటేలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థులను ప్రతిభా వంతులుగా తయారు చేసి ఆయారంగాల్లో వికాసం కలిగించే కార్యక్రమాలను వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహిస్తున్నది. ఆంగ్లమాధ్యమంలో అనుభవం, అంకితభావం, శోధన, సాధన, విశ్లేషణలతో పాఠాలు బోధించ గలిగిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థు లను తీర్చిదిద్దుతున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేకమైన శ్రద్ధచూపుతూ చదువులోనేకాక వక్తృత్వం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక పరిజ్ఞానం, మొదలైన అంశాల్లో శిక్షణ ఇచ్చి సమర్థవంతులుగా, సంస్కారవంతులుగా తీర్చి దిద్దుతున్నారు.ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రపంచంలోని అనేక దేశాలలో ఉన్నతమైన స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రపంచస్థాయి కంపనీల్లో ఇంజనీర్లుగా, సీఈవోలుగా, డాక్టర్లుగా, న్యాయవాదులుగా, వాణిజ్య వేత్తలుగా వివిధ స్థాయిలలో తమ ప్రజ్ఞా పాటవాలు చూపుతున్నారు. తమ ఎదుగుదలకు పునాదులు వేసింది వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్, కరీంనగర్ అని సగర్వంగా, సంతోషంగా వారు చెప్పుకుంటు న్నారు. ఒకటి నుండి పన్నెండో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఐఐటీ, నీట్ కోసం ప్రత్యేక తరగతులను ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో బోధిస్తున్నారు. విద్య కేవలం సర్టిఫికెట్లకే కాదు సంపూర్ణమైన వ్యక్తిత్వాన్ని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగే పరిపూర్ణ పరిజ్ఞానాన్ని సమర్థతను యోగ్య తను కల్పించాలనే ఏకైక లక్ష్యంతో వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహిస్తున్నారు. పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన విద్యనందిస్తోంది.

అద్భుతంగా ప్రధాని మోదీ పాలన



కరీంనగర్ సభలో మాట్లాడుతున్న మాజీమేయర్ సునీల్‌రావు

హుజూరాబాద్/గన్నేరువరం/భగత్‌నగర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పాలన 11ఏళ్లుగా అద్భుతంగా కొనసాగుతోందని బీజేపీ నాయకుడు వాసాల రమేష్, భారతదేశ దిశాదశను మార్చిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్, ప్రపంచం ప్రధాని మోదీవైపు చూస్తోందని కరీంనగర్ మాజీమేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శనివారం హుజూరాబాద్, గన్నేరువరం, కరీంనగర్‌లలో జరిగిన సంకల్ప సభల్లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ జాతీయ భద్రతకు కట్టుబడి ఉందని, అందుకే దేశం నేడు బీజేపీకి మద్దతుగా నిలుస్తోందన్నారు. రానున్న హుజూరాబాద్ మున్సిపల్‌ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురుతుందని వాసాల రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

నేత్రదాత సంస్మరణ సభ

జమ్మికుంట రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన నేత్రదాత ఎలిమిల్ల పుల్లయ్య(84) ఇటీవల మృత్యువాత పడిన విషయం తెలిసిందే. శనివారం వారి కుటుంబసభ్యులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సంస్మరణసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ అవయవ, శరీర నేత్రదానాలపై అవగాహన కల్పించారు. జ్ఞాపికను కుమారులైన రాజేంద్రప్రసాద్, సంపత్ కుమార్‌కు అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల ధర్నా

తిమ్మాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకుల శ్రీచైతన్య పాఠశాల బుక్‌స్టోర్స్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు పుస్తకాలను విక్రయించకూడదని ఆదేశించినా విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నాయకులు రమేష్, హేమంత్, శ్రీనివాస్, సందీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్, పవన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

తిమ్మాపూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై శనివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిరుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎస్.లింగమూర్తి (58) కొత్తపల్లి గ్రామం వద్ద రాజీవ్ రహదారి దాటుతున్నాడు. కరీంనగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు లింగమూర్తిని ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో లింగమూర్తి తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ పోలీసులు వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.